# ఆమణికి ఆహ్వానం

పద్మావతి దిట్టకవి

ఆహ్వానం ఆహ్వానం
ఆమణికి ఇదే మా ఆహ్వానం

నూతన యుగమై తనతో
నేతితో శుభమై పలుకగ ||ఆహ్వానం||

మావి చిగురు వికసించి
వేప పూత పెల్లి విరియ
ఆరు రుచుల కలయికగా
చేరు మనకు ఉగాదిగా ||ఆహ్వానం||

బంధువుల ఆగమనం
అందరికీ ఆనందం
పసి పాపల పసు పక్షుల
పులకింతల సందడిగ ||ఆహ్వానం||

కొమ్మ మీది కొయిలలూ
కమ్మని రాగం పలుక
పంచాంగం పఠియించీ
మంచి కవిత వినిపించగ ||ఆహ్వానం||

భక్తి తోడ పూజ చేయ
కుల దైవము వరములీయ
వ్యయ నామ వత్సరము
జయ మగునని ఆసించగ ||ఆహ్వానం||

నూతన యుగమై తనతో
నేతితో శుభమై పలుకగ